ఎగువ మానేరు నీటి విడుదల

ఎగువ మానేరు ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేస్తున్న ఇరిగేషన్ ఈఈ, సర్పంచ్ రాజు

గంభీరావుపేట, డిసెంబర్ 20: నర్మాల ఎగువ మానేరు నుంచి ఆయకట్టుకు బుధవారం సాగునీటిని విడుదల చేశారు. మా నేరు ప్రాజెక్టు కింద ఆయకట్టు భూముల యాసంగి పంటల సాగుకు ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేశామని ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ సర్పంచ్ ఎడబోయిన రాజు, డీఈ నర్సింగ్, నేతలు సురేందర్‌రెడ్డి, రాజేందర్, కిషోర్, రైతులు సిబ్బంది ఉన్నారు.

బాధితులకు 'చల్మెడ' భరోసా

చందుర్తి: సర్పంచ్ భూక్యా పంతులు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహరావు

వేములవాడ రూరల్, డిసెంబర్ 20: ఆటో బోల్తాపడ్డ ప్రమాదంలో మృతి చెందిన చింతల్‌ఠాణా ఆర్‌అండ్ ఆర్ కాలనీకి చెందిన జాతరకొండ మల్లవ్వ, కుర్ర బాలవ్వ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు బుధవారం పరామర్శించారు. ప్రమాదతీరును తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం వేములవాడ దవాఖానలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని చల్మెడ దవాఖానకు తరలించారు. ఇక్కడ సర్పంచ్ రాణి, అర్బన్ సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ రవిచంద్ర రావు, గుర్రం మల్లారెడ్డి, పార్వతి మహేశ్ గౌడ్, వెంకటరాములు, శ్రీనివాస్ ఉన్నారు.

రుద్రంగి, డిసెంబర్ 20 : రోడ్డు ప్రమాదంలో మరణించిన రుద్రంగికి చెందిన మోతె గంగాధర్, గుండెపోటుతో మరణించిన గసిగంటి శంకర్ కుటుంబసభ్యులను చల్మెడ లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ గంగం స్వరూపారాణి, సనుగుల పీఏసీఎస్ చెర్మన్ జలగం కిషన్‌రావు, నాయకులు గంగం మహేశ్, కేసీరెడ్డి నర్సరెడ్డి, బాబా, కర్ణవత్తుల దేవేందర్, ఉప్పులూటి గణేశ్, సింగారపు గంగారెడ్డి, దయ్యాల పెద్దులు పాల్గొన్నారు.

చందుర్తి, డిసెంబర్ 20: మండలంలోని దేవుని తండా గ్రామ సర్పంచ్ భూక్యా పంతులు నాయక్ (80) అనారోగ్య కారణాలతో సోమవారం అర్ధరాత్రి మృతి చెందగా. బుధవారం రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర ఉద్యమంలో పంతులు నాయక్ క్రియాశీల పాత్ర పోషించారన్నారు. వారి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, ఎంపీటీసీ రమేశ్ రావు, నాయకులు రాజం ఉన్నారు

వేతనాలివ్వాలని ఆర్డీవోకు వినతి

ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

వేములవాడ, డిసెంబర్ 20: ఉద్యోన్నతి కల్పించి ఇతర శాఖలకు బదిలీ చేసిన వీఆర్వేలు బుధవారం వేములవాడ ఆర్డీవో మధుసూదన్‌ను కలిశారు. వేతనాలు అందేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఇక్కడ వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ చందు, ప్రధాన కార్యదర్శి మల్లారం అర్జున్, సంఘం నేతలు రాజేందర్, తిరుపతి , సుధీర్, మంజుల, రేష్మ, లక్ష్మి, లక్ష్మీరాజం, రాజేందర్, రహీం, మాధవి, సుమ, విజయ, నిరంజన్, మేఘమాల, స్వప్న, లావణ్య, దేవేంద్ర, వేణు, రాకేష్, చంద్రకళ ఉన్నారు.

నిరుపేద యువతి వివాహానికి పుస్తెమట్టెలు

నిరుపేద యువతికి పుస్తె,మట్టెలు, పట్టుచీర అందజేస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి

వేములవాడ, డిసెంబర్ 20: వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌కు చెందిన మానస అనే నిరుపేద యువతి వివాహానికి మన్నెగూడెంకు చెందన కటకం ప్రసాద్ పుస్తె మట్టెలు, పట్టుచీర వితరణ చేశారు. బుధవారం యువతి ఇంటి కి వెళ్లి వేములవాడ డీ ఎస్పీ నాగేంద్రచారి చేతుల మీదుగా అందజేశారు. సోషల్‌మీడియా ద్వారా యువతి కుటుంబసభ్యుల దీనస్థితిని తెలుసుకొని సాయం చేశానని ప్రసాద్ తెలిపారు. ఇక్కడ అజీమ్ ఉన్నారు.

17వ పోలీస్ బెటాలియన్‌లో మెడికల్ క్యాంపు

పోలీస్ బెటాలియన్‌లో అధికారులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

సిరిసిల్ల రూరల్, డి సెంబర్ 20: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును కమాండెంట్ శ్రీనివాస రావు ప్రారంభించారు. కోణార్క్ హాస్పిటల్‌కు చెందిన న్యూరాలజిస్ట్ డాక్టర్ విక్రమ్ సింహారెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం బెటాలియన్ సిబ్బందికి నరాల బలహీనత, మెదడు రుగ్మతలపై అవగాహన కల్పించారు. టెస్ట్‌లు చేశారు. సిబ్బందికి ఈ సందర్భంగా కొణార్క్ హాస్పిటల్ వైద్య బృందానికి కమాండెంట్ శ్రీనివాస్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అసిస్టెంట్ కమాండెంట్ ఏజేపీ నారాయణ, పార్థసారథిరెడ్డి ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

రుద్రంగి, డిసెంబర్ 20: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన ఉండాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. బుధవారం రుద్రం గి పంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఎలక్ట్రిక్ బ స్సులు, మెట్రో సర్వీస్‌లు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఉపాధి హమీ, ఆయుష్మాన్‌భవ కార్డులు, వన్ నేషన్ వన్ రేషన్ కార్డుల గురించి ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఇక్కడ సర్పంచ్ తర్రె ప్రభలత ఉన్నారు.

కుక్కల దాడిలో ఏడు గొర్రెల మృతి

ముస్తాబాద్, డిసెంబర్ 20: పోతుగల్‌లో కుర్మపెంటయ్యకు చెందిన ఏడు గొర్రెలు కుక్కల దాడిలో మరణించాయి. తన ఇంటి ఆవరణలోని గొర్రెల షెడ్‌లో ఉంచిన గొర్రెలపై బుధవారం తెల్లవారుజామున కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి ఏడింటిని చంపివేశాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. రూ. 70 వేల నష్టం జరిగిందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విలపిస్తూ కోరారు.

ప్రజాభీష్టమే రామన్న అభిమతం

- మళ్లీ గ్రామ పంచాయతీలుగా విలీన గ్రామాలు!
- ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ నిర్ణయం
- ఈనెల 30 మున్సిపల్‌లో కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని సూచన
- హర్షంవ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు
- కాంగ్రెస్ సర్కారు నిర్ణయంపై ఉత్కంఠ

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 20: మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిద్ధమయ్యారు. సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన గ్రామాలను ప్రజాభీష్టం మేరకు తిరిగి పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈ నెల 30న మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని సభ్యులకు సూచించారు. ఇచ్చిన మాటను నిలుపుకున్న రామన్నకు ఆయా పల్లెల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కాగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, విలీన గ్రామాల కౌన్సిలర్లు, నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈనెల 30న జరిగే మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేస్తామని ప్రకటించారు.

సిరిసిల్ల బల్దియా పరిధిని విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం పట్టణ సమీపంలోని పల్లెలను మున్సిపాలిటీలో విలీనం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మళ్లీ విలీన గ్రామ పంచాయతీల విషయం తెరపైకి వచ్చింది. 2018లో అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ నేపథ్యంలో సిరిసిల్ల రూరల్ మండల పరిధిలోని తంగళ్లపల్లిని మండలకేంద్రంగా చేసి, సిరిసిల్ల పట్టణాన్ని ఆనుకొని ఉన్న రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, చిన్నబోనాల,పెద్దబోనాల, పెద్దూరు, సర్దాపూర్ ఏడు గ్రామాలను సిరిసిల్ల పట్టణంలో 2018లో విలీనం చేశారు. 2019 జనవరిలో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను వీలీనమైన ఏడు గ్రామాలను కలుపుకుని ఎన్నికలు నిర్వహించారు. మరో ఏడాది కాలం పాటు మున్సిపల్ పాలకవర్గం పనిచేయనున్నది. మున్సిపల్ ఎన్నికల తరువాత కొన్ని పార్టీలు విలీన గ్రామాలను మళ్లీ గ్రామ పంచాయతీలుగా మార్చాలని ఆందోళన చేశారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ విలీన గ్రామాల సమస్యలను పార్టీలు లెవనెత్తాయి. కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి ఏకంగా విలీన గ్రామాలను మళ్లీ గ్రామపంచాయతీలుగా మార్చుతామని బాండ్ పేపర్ రాసిచ్చారు. మంత్రి కేటీఆర్ సైతం ఎన్నికల ప్రచారంలో భాగంగా విలీన గ్రామాల ప్రజలు కోరుకుంటే, అలాగే కొనసాగిస్తామని సానుకూల ప్రకటన చేశారు. దీంతో విలీన గ్రామాల్లో ఒక్కసారిగా ఆశలు చిగురించాయి. బీఆర్ఎస్ వచ్చిన...కాంగ్రెస్ వచ్చిన తమ గ్రామాలు మళ్లీ గ్రామ పంచాయతీలుగా మారతాయని సంతోషంలో ఉన్నారు. ఇదిలా ఉండగా అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో విలీన గ్రామాలను మళ్లీ గ్రామపంచాయతీలు చేయడం అనివార్యంగా మారింది. ఇప్పుడు బంతి కాంగ్రెస్ కోర్టులో ఉన్నది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి ఇటీవలే సిరిసిల్లలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చే బాధ్యత తాను తీసుకుంటానని మరోసారి తేల్చి చెప్పడం గమనార్హం. దీంతో విలీన గ్రామాల్లో కులాలవారిగా, పార్టీలవారిగా సమావేశాలు, తీర్మానాలు చేస్తున్నారు. కాగా ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందో..విలీన గ్రామాల ప్రజల ఆశలను గల్లంతు చేస్తుందో వేచి చూడాల్సిందే.

విలీన గ్రామాలతో అర్బన్ మండలంగా సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన ఏడు గ్రామాలు రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, చిన్నబోనాల, పెద్దబోనాల, సర్దాపూర్, పెద్దూరు గ్రామాలతో కలిపి నూతన మండలంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ గ్రామాల ప్రజల నుంచి సిరిసిల్ల అర్బన్ మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ వస్తున్నది. గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు గ్రామాల్లో ఆస్తి, ఇంటి పన్నుల భారం తక్కువగా ఉండేది. ఉపాధి హమీ ద్వారా వ్యవసాయకూలీలు ఉపాధి పొందేవారు. ఇంటి పర్మిషన్, ఇంటి పన్నులు భారం ఎక్కువ కావడం, ప్రతి పనికి మున్సిపల్‌కు వెళ్లడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలుగా మారితే పాత రోజులు వస్తాయని సర్పంచ్, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీపీ, జడ్పీటీసీ ఇలా ప్రజాప్రతినిధులు తమకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని భావిస్తున్నారు.

విలీన గ్రామాల్లో హర్షం

ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ విలీన గ్రామాలను మళ్లీ గ్రామ పంచాయతీలుగా మార్చాలని మున్సిపల్ కౌన్సిల్‌కు సూచించడంతో విలీన గ్రామాల్లో హర్షం వ్యక్తం మవుతున్నది. కేటీఆర్ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణరావు, కౌన్సిలర్లు పోచి వేణి సత్య, భూక్యా రెడ్యానాయక్, లింగంపల్లి సత్యనారాయణ, ఒగ్గు ఉమ, రాజేశం, పాతూరి రాజిరెడ్డి, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గొల్లపల్లి బాలయ్యగౌడ్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం

వేములవాడ రూరల్, డిసెంబర్ 20: పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ రూరల్ ఠాణాలో సిబ్బంది విశ్రాంతి గది, నూతనంగా నిర్మించిన ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసులు ఆరోగ్యం పై దృష్టిపెట్టాలని సూచించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కో రారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్ర య్య, డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కృష్ణకుమార్, ఎస్ఐ మారుతి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గ్రంథాలయ ఆటోమేషన్ ఓరియంటేషన్

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 20: తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన మహిళా సంక్షేమ డిగ్రీ కళాశాలలో బుధవారం రాష్ట్ర స్థాయి గ్రంథాలయ ఆటోమేషన్ ఓరియంటేషన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ జి కృష్ణారెడ్డి హాజరై ఆటోమేషన్ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణలోని 22 గిరిజన మహిళా డిగ్రీ కళాశాలల లైబ్రెరియన్లు హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజని, వైస్ ప్రిన్సిపల్ సుధా సింధు, రెహన ఇప్పత్, కళాశాల గ్రంథ పాలకులు వడ్లకొండ రజిత ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్ధార్థ విద్యార్థులు

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పట్టణంలోని సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ నాగుల సంతోష్ తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాఠశాల బాలికల విభాగంలో 8వ తరగతి చదువుతున్న స్నేహ, బాలుర విభాగంలో విద్యార్థి వర్షిత్ ఎంపికయ్యారని వెల్లడించారు. వీరిని బుధవారం స్కూల్‌లో అభినందించారు.

విజిబుల్ పోలీసింగ్‌తో ప్రమాదాలకు అడ్డుకట్ట

- రాజన్నసిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- రగుడు జంక్షన్ వద్ద త్రీడీ యానిమేషన్ స్టాచ్యూల ఏర్పాటు

త్రీడీ యానిమేటెడ్‌తో కూడిన పెట్రో కారు, బ్లూకోల్ట్ కానిస్టేబుల్ స్టాచ్యూ

త్రీడీ స్టాచ్యూలను ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20: విజిబుల్ పోలీసింగ్‌తో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ అన్నారు. బుధవారం రగుడు జంక్షన్ వద్ద త్రీడీ యానిమేషన్ పెట్రో కారు, బ్లూ కోల్ట్ కానిస్టేబుల్‌తో కూడిన స్టాచ్యూలను ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశాలల్లో ప్రమాదాల నివారణకు ఇలాంటి స్టాచ్యూలను మనం ఎక్కువగా చూస్తుంటామన్నారు. వీటి వల్ల అతివేగంగా వచ్చేవారు, మద్యం తాగి వాహనాలపై వస్తున్నవారు ఈ స్టాచ్యూలను చూసి పోలీసులు ఉన్నారనే భావనతో రూల్స్ పాటించే అవకాశం ఉంటుందన్నారు. సిరిసిల్ల పట్టణంలోని రగుడు జంక్షన్ వద్ద ఈఏడాది ఎక్కువగా ప్రమాదాలు జరిగాయని ఈ నేపథ్యంలోనే ఇక్కడ త్రీడీ యానిమేషన్ స్టాచ్యూలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కూడా కనబడే విధంగా రేడియం స్టికర్లు అతికించినట్లు వివరించారు. ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ ఉపేందర్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు సిబ్బంది ఉన్నారు.

ధర్మారంలోని దశరథ వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ ఎరువుతో పండిస్తున్న పంటలను పరిశీలిస్తున్న డీఏవో భాస్కర్, ఏవో, ఏఈవోలు

'సేంద్రియ సాగుతో అధిక లాభాలు'

కోనరావుపేట, డిసెంబర్ 20: సేంద్రియ విధానంలో సాగుతో పెట్టుబడి తక్కువ లాభాలు అధికమని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ అన్నారు. మండలంలోని ధర్మారంలో దశరథ అనే రైతు సేంద్రియ విధానంలో సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాన్ని బుధవారం సందర్శించారు. సుమారు 25 ఎకరాల్లో మామిడి, సీతాఫలం, సపోటాతోపాటు వివిధ రకాల పండ్ల తోటలను సాగుచేయడం సంతోషకరమన్నారు. ఇతర రైతులు దశరథను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం సత్యవతి గోశాల నిర్వహకులు మూగాల ప్రభాకర్ సేంద్రియ ఎరువులు, వాడకంపై రైతులు, ఏఈవోలకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఏడీఏ వాణి, ఏంఏవో వెంకట్రావమ్మ, సాయికిరణ్, ప్రణీత, సందిప్, సురేశ్, వెంకటేశ్, అనూషా పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో నర్సంపేట ఎమ్మెల్యే


కోడెమొక్కు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే దంపతులు

వేములవాడటౌన్, డిసెంబర్ 20: ఎములాడ రాజన్నను బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాయేశుడికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కును సమర్పించారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాద వితరణ చేశారు. వారి వెంట ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్ తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, డిసెంబర్ 20: 2023-24 విద్యా సంవత్సరానికి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం విద్యార్థులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి ఎ.వినోద్‌కుమార్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, డిజేబుల్డ్, మైనార్టీ వర్గాలకు చెందిన రెన్యువల్, చదువుకుంటున్న విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈపాస్ వెబ్‌సైట్ (https://telanganaepass.gov.in) నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్‌పైన మేనేజర్ ఇచ్చి అకౌంట్ నంబర్లను పెన్నుతో స్పష్టంగా రాయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న గత సంవత్సరానికి సంబంధించి స్కాలర్‌షిప్స్ హార్డ్‌కాపీలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రాజన్నసిరిసిల్ల లో ఈనెల 25లోగా అందించాలని ఆయన కోరారు.

ఇల్లంతకుంట: అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలను ఊరేగింపుగా తీసుకువస్తున్న రామ భక్తులు

ఆలయాలకు అయోధ్య రాముడి అక్షింతలు

ఇల్లంతకుంట డిసెంబర్ 20: అయోధ్య రాముడి అక్షింతలను మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయానికి బుధవారం తీసుకెళ్లి పూజలు చేశామని కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి అక్షింతలు అందజేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, సమితి అధ్యక్షుడు ఎగుర్ల శ్రీనివాస్, కాసుపాక కిషన్, తాటిపెల్లి మహేశ్, నాయకులు బాలరాజు, తిరుపతి, నరేందర్, మహేందర్, సంతోష్, స్వామి, రమేశ్, మధు ఉన్నారు.

అక్షింతల శోభాయాత్ర

వేములవాడ టౌన్, డిసెంబర్ 20: వేములవాడలోని తిప్పాపూరం బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయంలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య శ్రీ రాంలాల మందిరంలో ప్రాణప్రతిష్ఠచేసే పూజిత అక్షింతలకు అర్చకులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు, రేగుల మల్లికార్జున్, గర్శకుర్తివెంకన్న,గడప కిషోర్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యాక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. జిల్లా స్థాయి కబడ్డీలో మొదటిస్థానం ఎల్లారెడ్డిపేట, ద్వితీయస్థానం ఇల్లంతకుంట, వాలీబాల్‌లో ప్రథమ స్థానం వీర్నపల్లి, ద్వితీయస్థానంలో ఎల్లారెడ్డిపేట, ఖోఖోలో మొదటి, ద్వితీయ స్థానంలో ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి కేజీబీవీ పాఠశాలల విద్యార్థినులు నిలిచినట్లు వెల్లడించారు. ఇక్కడ జిల్లా కోఆర్డినేటర్ పద్మజ, ఎస్జీఎఫ్ సెక్రటరీ దేవత ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తెలంగాణ చౌక్, డిసెంబర్ 20: పట్టణంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖుద్దూస్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా సన్మానించింది. బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో వీడ్కోలు పలికారు. ఇక్కడ కౌన్సిలర్ రెడ్యానాయక్, హెచ్ఎం భాగ్యరేఖ, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 20: మస్కట్‌లో గుండెపోటుతో మరణించిన రామన్నపల్లెకు చెందిన సిలువేరి నాంపల్లి కుటుంబానికి బీఆర్ఎస్ నేత, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య ఆర్థిక సాయం చేశారు. బుధవారం నాంపల్లి కుటుంబీకులను పరామర్శించి రూ.5వేలు అందించారు. కుటుంబ దీనస్థితిని మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ సర్పంచ్ ఆత్మకూరి రంగయ్యయాదవ్, బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు సిలువేరి సంజీవ్, జక్కుల శ్రీశైలం, ఆత్మకూరి ఏల్లయ్య, సిలువేరి రాజు, జూపల్లి శ్రీనివాస్, కొందికొప్పుల జగన్, జీవన్, శ్రీనివాస్, సాయికృష్ణ, ఆత్మకూరి అనిల్,విజయ్ ఉన్నారు.

72 మంది యువతకు ఉద్యోగాలు

ఇల్లంతకుంట, డిసెంబర్ 20 :విజయ సారథి స్కిల్ డెలవప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 72 మంది యువతకు ఉద్యోగాలు అభించాయని సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి తెలిపారు. ఇందులో పది కంపెనీలు పాల్గొని రిక్రూట్ చేసుకున్నాయని చెప్పారు. మొత్తం 168 మంది హాజరయ్యారని వెల్లడించారు.

అసోషియేట్ అధ్యక్షుడిగా విష్ణు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 20: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అసోషియేషన్ అధ్యక్షుడిగా బొప్పాపూర్‌కు చెందిన నీరటి విష్ణు ప్రసాద్‌ను బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విష్ణు ప్రసాద్‌ను పలువురు అభినందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, డిసెంబర్ 20: మండలంలోని మామిడిపల్లిలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాసాల రాజరాం, ఉపాధ్యక్షుడిగా సాసాల గంగయ్య, కోశాధికారిగా సాసాల చిన్న మల్లేశం, కార్యదర్శిగా సాసాల మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సాసాల రాజయ్యను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను సంఘం సభ్యులు అభినందించారు.

అక్కపల్లిలో వైద్య శిబిరం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 20: అక్కపల్లిలో వికస